ప్రకాశం జిల్లా తేది:14.10.2022

**జిల్లా వ్యాప్తంగా ACB టోల్ ఫ్రీ నెంబర్ 14400, SEB టోల్ ఫ్రీ నెంబర్ 14500 మరియు దిశా యాప్ బ్యానర్లు ఏర్పాటు- ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు**

ప్రకాశం జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీస్ మరియు SEB అధికారులు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీసు కార్యాలయాల వద్ద అవినీతి నిరోధక శాఖ (ACB) టోల్ ఫ్రీ నెంబర్ 14400, కళాశాలలు మరియు ఇతర ప్రదేశాల్లో SEB టోల్ ఫ్రీ నెంబర్ 14500, దిశా యాప్ తో కూడిన బ్యానర్ లను ప్రజలందరికీ కనబడే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రభుత్వ శాఖలలో అవినీతి, లంచగొండి తనం నిరోధించేందుకు తీసుకున్న చర్యలో భాగంగా ఇటీవల ACB టోల్ ఫ్రీ నెంబర్ 14400 ను ప్రజలకి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు, ఏ ప్రభుత్వ శాఖకు చెందిన అధికారి అయిన ప్రజల పనులు చెయ్యడానికి వస్తు, ధన రూపంలో లంచం అడిగినచొ బాధితులు తక్షణమే ACB టోల్ ఫ్రీ నెంబర్ 14400 కు కాల్ చేసి సమాచారం అందించిన యెడల, సంబంధిత ప్రభుత్వ అధికారిపై తగిన చర్యలు తీసుకొని బాధితునికి న్యాయం చేస్తారని, ప్రజలందరూ అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని SP గారు సూచించారు.

అలాగే స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 14500 కు ఫోన్ చేసి అక్రమ మద్యం, నాటుసారా, ఇసుక అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీసు శాఖకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ , కళాశాలలు మరియు ఇతర ముఖ్య ప్రదేశాలు దిశా యాప్ గురించి ఫ్లెక్సీ లు, హోర్డింగ్స్, వాల్ పోస్టర్లు ఏర్పాటు చేసి అత్యవసర మరియు ఆపద సమయంలో దిశా యాప్ ద్వారా ఏ విధంగా రక్షణ పొందవచ్చొ కళాశాలల విద్యార్థినిలకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలను పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టారు. విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, ఫేక్ లోన్ యాప్ లు, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలు తదితర అంశాలపై కూడా అవగాహన కార్యక్రమం కల్పిస్తున్నారు.


PRAKASAM
POLICE


14400


14400




SOS
Shot on OnePlus


14400




PER PRIMARY SCHOOL
PODILI. 523240
PRAKASAM. DISt. A.P
SAY NO TO DRUGS
14500


14400
ప్రకాశం జిల్లా పోలీస్